# ఊడ్పుల పాట - గణపతయ్య

గణపతయ్య
గణపతయ్య
ఉండ్రాళ్ళూ నీకు పోతురా
ఓ గణపతయ్య
మందకొడిగ వుండబోకురా||

గణపతయ్య
గణపతయ్య
జమ్మిపత్రి పూజసేతురా
ఓ గణపతయ్య
ముందెనీకు పూజసేతురా||

గణపతయ్య
గణపతయ్య
మనసునిండు పూజసేతురా
ఓ గణపతయ్య
మమ్ము ఎపుడు మరువబోకురా||



PDF created with pdfFactory trial version www.pdffactory.com

గణపతయ్య
గణపతయ్య
ఊరిలోన ఊరేగించెదా
ఓ గణపతయ్య
ఉయ్యాలల ఊపుతానురా//

గణపతయ్య
గణపతయ్య
ఉండ్రాళ్ళూ నీకు పోతురా
ఓ గణపతయ్య
మమ్మ ఎప్పుడు మరువబోకురా//

Keywords: ooDpula pATa, gaNapatayya pATa, jAnapada gaNapati pATa, unDrALLu, pUja sEturA



PDF created with pdfFactory trial version www.pdffactory.com